# పంద్రాగస్టుకు తెలుగు ప్రముఖులకు ఘనంగా సన్మానం





**ముంబై ప్రజాకాంక్ష:** మజ్దూర్ మజ్దూర్ భాయ్ భాయ్ మజ్దూర్ సంఘటన ఆధ్వర్యంలో 79వ పంద్రాగస్ట్ పురస్కరించుకొని తెలుగు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. మొదట త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. పాట్కర్ కాలేజీ విద్యార్థులు సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించారు. మ్యూజిసియన్ కామత్ గారు మేజిక్ షో నిర్వహించారు. సభకు ముంబై రచయిత కవి డాక్టర్ అంబల్ల జనార్ధన్, ప్రముఖ నాటక బృందం "ఐడియా" అధినేత, దర్శకులు ముజీబ్ ఖాన్, పోలీస్ అధికారి సాలుంఖే, అసంఘటిత కాంగర్ నేత మనోజ్ వ్యవహారే అధితులుగా హాజరయ్యారు. జనార్ధన్ మాట్లాడుతూ దేశంలోని అసంఘటిత కార్మికులకై "సంఘటిత కార్మికుల" చట్టాల వలె ప్రావిడెంట్ ఫండ్, కార్మిక భీమా, ప్రమాద నష్టపరిహారం మొదలగు వసతులు వారికి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి అసంఘటిత కార్మికునికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించి ప్రభుత్వం ద్వారా కార్మిక భీమా కల్పించాలన్నారు. మరో ప్రముఖులు ముజీబ్ మాట్లాడుతూ తమ బృందంచే గత 20ఏళ్ళు మున్షీ ప్రేంచంద్ కథల ఆధారంగా పలు భారతీయ భాషల్లో నాటికలు ప్రదర్శిస్తున్నామన్నారు. నిర్వాహకులు "తెలుగు సమాచార్" ఎడిటర్ సిరిమల్లె శ్రీనివాస్, జనార్ధన్, ముజీబ్ ఖాన్ లను శాల్వ కప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఇందులో సంఘటన అధ్యక్షులు రమేశ్ చౌవల్ వ్యాఖ్యాతగా, శ్రీరామ్ కాషాయ్య, రెహమాన్ భాయి, కోమటా రాములు, బీరప్ప, మీనయ్య, రుక్మిణి లు పాల్గొన్నారు.